17వ అధ్యాయం

# ١٧ - بَابٌ فِي وُجُوبِ الانْقِيَادِ لِحُكْمِ اللهِ وَمَا يَقُولُهُ مَنْ دُعِيَ إِلَى ذٰلِكَ، وَأُمِرَ بِمَعْرُوفٍ أَوْ نُهِيَ عَنْ مُنْكَرٍ

# దైవాజ్ఞను పాలించడం అవసరం, ఎవరినన్నా దైవాజ్ఞల్ని పాలించమని ఆహ్వానించినప్పుడు, మంచిని గురించి ఆదేశించి చెడునుండి వారించినప్పుడు ఎదుటివ్యక్తి ఏం జవాబు చెప్పాలి?

قال الله تعالى: ﴿ فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوا فِي أَنفُسِهِمْ حَرَجًا مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا ﴾ [النساء: ٦٥]، وقال تعالى: ﴿ إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن يَقُولُوا سَمِعْنَا وَأَطَعْنَا وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴾ [النور: ٥١].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "కాదు, ఓ ముహమ్మద్! నీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను న్యాయనిర్ణేతగా స్వీకరించనంతవరకు, ఇంకా నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి వారి మనస్సులలో కూడా ఏమాత్రం సంకోచం లేకుండా దానిని యథాతథంగా శిరసావహించనంతవరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు." (అన్ నిసా : 65)

మరోచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు : "విశ్వసించే వారి పని ఏమిటంటే, తమ వ్యాజ్యాన్ని దైవప్రవక్త పరిష్కరించే విషయంలో వారు అల్లాహ్ వైపుకూ, ప్రవక్త వైపుకూ పిలువబడితే, "మేము విన్నాము. విధేయత చూపాము" అని అనాలి. అలాంటివారే సాఫల్యం పొందుతారు. (అన్ నూర్ : 51)

وَفِيهِ مِنَ الأَحَادِيثِ حَدِيثُ أَبِي هُرَيْرَةَ الْمَذْكُورُ فِي أَوَّلِ الْبَابِ قَبْلَهُ، وَغَيْرُهُ مِنَ الأَحَادِيثِ فِيهِ.

ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసుల్లో ఒకటి ఇంతకుముందు అధ్యాయం ప్రారం

ఖంలో ప్రస్తావించబడింది. అదిగాక ఇంకా అనేక హదీసులు కూడా ఉన్నాయి.

169. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : "ఆకాశాలలో, భూమిపై ఉన్న సమస్తమూ అల్లాహ్‌దే. మీరు మీ మనస్సులలో ఉన్న విషయాలను గ్రహించినా లేక దాచినా, వాటి గురించి ఎట్టకేలకు అల్లాహ్ లెక్క తీసుకుంటాడు." (అల్ బఖర : 284) అన్న దివ్య ఖుర్‌ఆన్ సూక్తి అవతరించినప్పుడు దైవప్రవక్త అనుచరులకు అది భారంగా తోచింది. వారు దైవప్రవక్త దగ్గరికి వెళ్ళి మోకాళ్ళ ఆధారంగా కూర్చొని "ఓ దైవప్రవక్తా! (ఇంతకు ముందు) మాలో నిర్వర్తించగల శక్తి ఉన్న ఆచరణలే మాపై మోపబడ్డాయి. (ఉదా) నమాజ్, జిహాద్, ఉపవాసాలు, దానధర్మాలు. కాని ఇప్పుడు మీపై ఈ సూక్తి అవతరించింది. ఈ సూక్తి (లోని విషయం) మా శక్తికి మించినది" అని విన్నవించుకున్నారు. అది విని ఆయన "మీకు పూర్వం గ్రంథవహులు (యూదులు, క్రైస్తవులు) "మేము విన్నాము కాని అంగీకరించట్లేదు'' అన్నట్లుగా మీరు కూడా అలాగే జవాబు చెబుదామనుకుంటున్నారా ఏమిటి? జాగ్రత్త! మీరు మాత్రం 'మేము విన్నాము. శిరసావహించాము. స్వామీ! క్షమాభిక్ష పెట్టు అని మేము నిన్ను అర్థిస్తున్నాము. చివరికి మేమంతా

١٦٩ ـ عن أَبي هريرة رضي الله عنه، قال: لَمَّا نَزَلَتْ عَلَى رسولِ الله ﷺ ﴿ لِلَّهِ مَا فِي ٱلسَّمَٰوَٰتِ وَمَا فِي ٱلْأَرْضِ وَإِن تُبْدُوا۟ مَا فِىٓ أَنفُسِكُمْ أَوْ تُخْفُوهُ يُحَاسِبْكُم بِهِ ٱللَّهُ ﴾ الآية [البقرة: ٢٨٤]، اشْتَدَّ ذٰلكَ عَلَى أَصْحَابِ رسول الله ﷺ، فَأَتَوْا رسولَ الله ﷺ، ثُمَّ بَرَكُوا عَلَى الرُّكَبِ فَقَالُوا: أَيْ رسولَ اللهِ! كُلِّفْنَا مِنَ الأَعْمَالِ مَا نُطِيقُ: الصَّلاةَ وَالْجِهَادَ وَالصِّيَامَ وَالصَّدَقَةَ، وَقَدْ أُنْزِلَتْ عَلَيْكَ هٰذِهِ الآيَةُ

وَلا نُطِيقُهَا. قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَتُرِيدُونَ أَنْ تَقُولُوا كَمَا قَالَ أَهْلُ الْكِتَابَيْنِ مِنْ قَبْلِكُمْ: سَمِعْنَا وَعَصَيْنَا؟ بَلْ قُولُوا: سَمِعْنَا وَأَطَعْنَا غُفْرَانَكَ رَبَّنَا وإِلَيْكَ الْمَصِيرُ» فَلَمَّا اقْتَرَأَهَا الْقَوْمُ، وَذَلَّتْ بِهَا أَلْسِنَتُهُمْ؛ أَنْزَلَ اللهُ تَعَالَى فِي إِثْرِهَا: ﴿ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيْهِ مِن رَّبِّهِۦ وَٱلْمُؤْمِنُونَۚ كُلٌّ ءَامَنَ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ لَا نُفَرِّقُ بَيْنَ أَحَدٍ مِّن رُّسُلِهِۦۚ وَقَالُواْ سَمِعْنَا وَأَطَعْنَاۖ غُفْرَانَكَ رَبَّنَا وَإِلَيْكَ ٱلْمَصِيرُ﴾ فَلَمَّا فَعَلُوا ذٰلِكَ نَسَخَهَا اللهُ تَعَالَى؛ فَأَنْزَلَ اللهُ عَزَّ وَجَلَّ: ﴿لَا يُكَلِّفُ

నీదెసకే మరలివస్తాము' అనాలి సుమా!" అని హితోపదేశం చేశారు.

ప్రజలు (దైవప్రవక్త సూచించిన) వాక్యాలను పఠించారు. వారి నాలుకలు ఆ వాక్యాలను చదువుతూ పలచబడిన తరువాత అల్లాహ్ "ఆమనర్రసూలు బిమా ఉంజిల ఇలైహి మిర్రబ్బిహీ వల్ మూ'మినూన్...." అన్న సూక్తులను అవతరింపజేశాడు. "ప్రవక్త తనపై తన ప్రభువు నుండి అవతరించిన దాన్ని విశ్వసించాడు. ఈ ప్రవక్తను అనుసరించేవారు కూడా దానిని హృదయపూర్వకంగా స్వీకరించారు. వారంతా అల్లాహ్‌నూ, ఆయన దూతలనూ, ఆయన గ్రంథాలనూ, ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు. వారు ఇలా అంటారు: మేము ఆయన ప్రవక్తలలో ఏ ఒక్కరినీ భేదభావంతో చూడము. మేము ఆదేశం విన్నాం. శిరసా వహించాం. స్వామీ! క్షమాభిక్ష పెట్టు అని మేము నిన్ను అర్థిస్తున్నాము. చివరకు మేమంతా నీదెసకే మరలి వస్తాము."

వారు (పై ఆయతులో చెప్పినట్లు) చేయగానే వారికి భారంగా తోచిన సూక్తిని అల్లాహ్ రద్దుపరచాడు. (దాని స్థానే) ఈ సూక్తిని అవతరింపజేశాడు. "ఏ ప్రాణిపైనా అల్లాహ్ దాని శక్తిసామర్థ్యాలకు మించిన బరువు బాధ్యతలను

اللّٰهُ نَفْسًا إِلَّا وُسْعَهَا لَهَا مَا كَسَبَتْ وَعَلَيْهَا مَا اكْتَسَبَتْ رَبَّنَا لَا تُؤَاخِذْنَا إِن نَّسِينَا أَوْ أَخْطَأْنَا﴾، قَالَ: «نَعَمْ ﴿رَبَّنَا وَلَا تَحْمِلْ عَلَيْنَا إِصْرًا كَمَا حَمَلْتَهُ عَلَى الَّذِينَ مِن قَبْلِنَا﴾، قَالَ: نَعَمْ ﴿رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهِ﴾، قَالَ: نَعَمْ ﴿وَاعْفُ عَنَّا وَاغْفِرْ لَنَا وَارْحَمْنَا أَنتَ مَوْلَانَا فَانصُرْنَا عَلَى الْقَوْمِ الْكَافِرِينَ﴾، قَالَ: نَعَمْ» رواه مسلم.

మోపడు. తాను సంపాదించిన పుణ్యానికి సత్ఫలితాన్నీ, తాను కూడబెట్టిన పాపానికి దుష్ఫలితాన్నీ ప్రతి వ్యక్తీ అనుభవిస్తాడు. "మా ప్రభూ! పొరపాటువల్ల జరిగే మా తప్పులను పట్టబోకు" దానికి అల్లాహ్ 'సరే' అన్నాడు. "స్వామీ! మాకు పూర్వం వారిపై మోపిన భారాన్ని మాపై మోపకు!" అల్లాహ్ 'సరే'నన్నాడు. "ప్రభూ! ఏ బరువును మోసే శక్తి మాలో లేదో, దానిని మాపై మోపకు." అల్లాహ్ దానికీ 'సరే'నన్నాడు. "మమ్మల్ని మన్నించి వదలిపెట్టు. మమ్మల్ని క్షమించు. మమ్మల్ని కరుణించు. నీవు మాకు రక్షకుడవు. అవిశ్వాసులకు వ్యతిరేకంగా నీవు మాకు సహాయపడు." అల్లాహ్ అందుకు కూడా అంగీకరించాడు. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని విశ్వాస ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఇస్లాం అవతరణ ప్రారంభకాలంలో మనిషి మనసులో జనించే ఆలోచనలు, దుశ్శంకలను గురించి కూడా దేవుడు నిలదీస్తాడన్న సూక్తి అవతరించింది. వాస్తవానికి మనసులో జనించే ఆలోచనల్ని మనిషి పూర్తిగా అదుపులో పెట్టుకోలేడు. అందుకే దైవప్రవక్త సహచరులకు సహజంగానే దానిగురించి భయం పట్టుకుంది. అయితే ప్రవక్త సూచనానుసారం ఆయన అనుచరులు దైవానికి విధేయత కనబరచినందుకు దేవుడు ఆ సూక్తిని రద్దుపరచి, సృష్టిలో ఏ జీవిపై కూడా శక్తికి మించిన బరువు బాధ్యతలు మోపటం జరగదని ప్రకటించాడు. ఇక షరీఅత్‌లో మానవశక్తికి మించిన పని ఏదీ లేదు, కనుక ఇకపై ప్రతి ముస్లిం దేవుడిచ్చిన ఆదేశాలన్నిటినీ తప్పకుండా పాటించాలి.